# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

● చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్



భీమారం : పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్

భీమారం, నవంబర్ 11 : అభివృద్ధిని చూశారు కాబట్టే బీఆర్ఎస్ పార్టీలో పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల నుంచి నుంచి చేరుతున్నారని, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ పేర్కొన్నారు. క్యాతన్‌పల్లి విప్ బాల్క సుమన్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం ఖాజీపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి బాల్క సుమన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ సర్కారు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో జంగిడి సురేశ్, గోదారి సుధాకర్, గోదారి మహేశ్, మనోహర్, జగటి సమ్మయ్య, బీరేశ్, సతీశ్, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు జలంపల్లి తిరుపతి, గోదారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం**

మందమర్రి రూరల్,నవంబర్11: అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. శనివారం ఆయన మందమర్రి మండలంలోని చిర్రకుంట, శంకర్‌పల్లి, సారంగపల్లి, అందుగుల పేట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పల్లెల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం గ్రామాలకు వరంగా మారిందన్నారు. 60 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మందమర్రి మండలం సండ్రోన్ పల్లి గ్రామంలో ఏకంగా 500 కోట్లతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని తీసుకువచ్చామని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని,భవిష్యత్‌లో కూడా మరిన్ని అభివృద్ధి పథకాలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం సంపూర్ణ మద్దతుతో గెలుపొందుతానన్న పూర్తి విశ్వాసం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేశ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరనేని సంజీవరావు, జడ్పీటీసీ వేల్పుల రవి, ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ రాజ్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్, సర్పంచులు సల్లూరి సది, పర్వీన్ సుల్తానా ఫిరోజ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన గిరిజనులు**

కోటపల్లి, నవంబర్ 11 : కోటపల్లి మండలం ఆలుగామ గ్రామానికి చెందిన 45 మంది గిరిజనులు ఎంపీపీ మంత్రి సురేఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. పోడు భూముల పట్టాలు ఇవ్వడంతో పాటు భూములలో బోరు బావులు వేయించినందుకు గాను తాము స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు గిరిజనులు వివరించారు. గిరిజనుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని, బాల్క సుమన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రెండవసారి ఎమ్మెల్యే చేస్తామని చెప్పారు.



విప్ బాల్క సుమన్‌కు స్వాగతం పలుకుతున్న ఒగ్గు డోలు కళాకారులు

బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మడె వెంకటస్వామి, తలండి సత్తయ్య, సాకటి శేఖర్ గిరిజనులు ఉన్నారు.

**గాయపడిన నాయకుడిని పరామర్శించిన బాల్క సుమన్**

రామకృష్ణాపూర్, నవంబర్ 11: చెన్నూర్ నియోజకవర్గం రామకృష్ణాపూర్ పట్టణ చెందిన సీనియర్ నాయకుడు రామిడి కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ శనివారం రాజీవ్ చౌక్‌లోని బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట పార్టీ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, నాయకుడు డా. రాజారమేశ్‌బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వార్డు కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, జిలకర మహేశ్, యువ నాయకుడు గాజుల చంద్రకిరణ్ తదితరులున్నారు.

**బాల్క సుమన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

కోటపల్లి, నవంబర్ 11 : చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎడగట్ట సర్పంచ్ కాయిత మల్లేశ్ కోరారు. కోటపల్లి మండలంలోని ఎడగట్ట గ్రామంలో సర్పంచ్ కాయిత మల్లేశ్, గ్రామ ఇన్‌చార్జి మంత్రి రామయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి భారత రాష్ట్ర సమితి మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచారు. బీఆర్ఎస్‌తోనే ప్రగతి సాధ్యమవుతుందని రైతులు, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి సీఎంగా కేసీఆర్‌ను, చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకె వెంకన్న, బోగె మాంతయ్య, జుమిడి రాజబాపు తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి :గిరిజనులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ బాల్క సుమన్

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి**

చెన్నూర్, నవంబర్ 11: ఇప్పటి వరకు చేపట్టిన పలు అభివృద్ధి పనులు, అమలు చేసి సంక్షేమ పథకాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 6 వార్డులోని గెర్రకాలనీలో శనివారం నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు తుమ్మ రమేశ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, నాయిని సతీశ్, అరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, నిమ్మల సంతోష్, తదితరులున్నారు.

**బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం**

మందమర్రి, నవంబర్ 11: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు రామన్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పొడిశెట్టి సత్యం తండ్రి రాజయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ వెంటనే స్పందించి బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు శనివారం సత్యం ఇంటికి వెళ్లి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూపెల్లి కనకయ్య, సీపెల్లి రాజలింగు, వార్డు అధ్యక్షుడు మెండె భాస్కర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్ : రామిడి కుమార్‌ను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బాల్క సుమన్



మందమర్రి: బాధితులకు నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను కలిసిన మండల నాయకులు



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన జాగృతి నాయకులు

జైపూర్, నవంబర్ 11: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను నిజామాబాద్‌లోని తన నివాసంలో శనివారం మండల జాగృతి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాసన సభ ఎన్నికలకు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు మండల యూత్ అధ్యక్షుడు మేడి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, నాయకులు మోత్కూరి రవి, గడ్డం సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు పారుపల్లి విద్యార్థుల ప్రాజెక్ట్



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

కోటపల్లి, నవంబర్ 11 : రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు కోటపల్లి మండలంలోని పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన పూలు ఆరోగ్యానికి మేలు అనే ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండేటి యోగేశ్వర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ఆరోగ్యం శ్రేయస్సు కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం అనే అంశంపై పారుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు డీ హరికృష్ణ, ఎం అక్షయ్ పూలు ఆరోగ్యానికి మేలు అనే అంశాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ ఆలోచింపచేసేలా ఉండగా ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రస్థాయి కి ఎంపిక చేశారు. పర్యావరణ ప్రాజెక్ట్‌ను రూపొందించడంలో సహకరించిన పాఠశాల హెచ్ఎం యేగేశ్వర్, గైడ్ టీచర్ సతీశ్ కుమార్‌ను పలువురు అభినందించారు.

## రాష్టస్థాయి నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక



రాష్టస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో జరిగిన 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో నాలుగు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డీఈవో యాదయ్య తెలిపారు. నాలుగు పాఠశాలల నుంచి నాలుగు టీంలు అంటే టీంకు ఇద్దరి చొప్పున 8 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల్లో చెన్నూర్ రైసింగ్ సన్ స్కూల్ విద్యార్థులు బీ హాసిని, ఏ ఎలిజబెత్ ప్రాజెక్టు(ట్రాస్ నెట్స్), జన్నారం స్లేట్ హై స్కూల్ విద్యార్థులు బీ శ్రీజ, బీ అశ్రుత ప్రాజెక్టు (యూసెజ్ ఆఫ్ మెథనాల్), బెల్లంపల్లి ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్(గర్ల్స్) స్కూల్ విద్యార్థులు ఎం నిహారిక, ఎం వైష్ణవి ప్రాజెక్టు (బయోడిగ్రెడెబుల్ సానిటరీ న్యాప్‌కిన్స్), పారుపల్లి జడ్పీఎస్ఎస్ విద్యార్థులు డీ హరిక్రిష్ణ, ఎం అక్షయ్ ప్రాజెక్టు(యూస్ ఫ్లోరా మోర్ గెట్ హెల్త్ ష్యూర్)లు ఉన్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈవో యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధు బాబు తదితరులు అభినందించారు.